

# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

బుధవారం 1 జూలై 2026 పేజీలు : 8

## ప్రభుత్వ ఆరోగ్య సేవలు ప్రజలకు
# నూటికి నూరు శాతం అందించాలి



**ఆరోగ్య కేంద్రాల్లో నాణ్యమైన వైద్య సేవలు, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి**

**వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆన్‌లైన్ సమీక్ష**

**సంగారెడ్డి, ప్రజా జ్యోతి జూన్ 30:--**

జిల్లాలో ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలు, వైద్య సేవలను అర్హులైన ప్రతి ఒక్కరికీ నూటికి నూరు శాతం అందేలా సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో ఆన్‌లైన్ జూమ్ సమావేశం నిర్వహించి ఆరోగ్య సేవల అమలుపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెడికల్ ఆఫీసర్లు, సిబ్బంది విధులకు నిర్ణీత సమయానికి తప్పనిసరిగా హాజరై ప్రజలకు నాణ్యమైన, సకాలంలో వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని స్పష్టం చేశారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తాగునీటి సౌకర్యం, పరిశుభ్రమైన వాతావరణం, - మిగతా 7లో

## వాగులు, నాళాలు, కాలువలను మింగేస్తున్న
# నిర్లక్ష్యంగా ఉన్న ఇరిగేషన్ అధికారులు

ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఈ అక్రమాలా?

మునిదేవుని పల్లి, మనసాన్పల్లి గ్రామాల్లో నాళాలు, వాగులు, కాలువలు కబ్జా.

మామూళ్ల మాత్తే ఈ నిర్లక్ష్యానికి నిదర్శనమా?



6




## అక్షర కృషీవలుడి
# సహనానికి పరీక్ష

రెండేళ్లుగా అక్రిడిటేషన్ కోసం ఎదురుచూపులు..

అర్హులైన జర్నలిస్టులకు న్యాయం ఎప్పుడు?

2024లో పాత కార్డుల గడువు ముగిసినా ఇప్పటికీ కొత్త కార్డులు అందరికీ అందని పరిస్థితి

అక్రిడిటేషన్‌ల సంఖ్య పెంచుతున్నామన్న ప్రచారం.. కానీ నత్తనడకన ప్రక్రియ

మే 15లోపు దరఖాస్తు చేసిన వారందరికీ కార్డులు ఇస్తామన్న హామీ ఏమైంది?

కొన్ని పత్రికలపై వివక్ష ఎందుకు?

ప్రభుత్వం సమాధానం చెప్పాలంటున్న జర్నలిస్టులు

ఎన్ని అక్రిడిటేషన్ కార్డులు జారీ చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్

2

# భూ హక్కుల కోసం పక్కాగా రీ-సర్వే




--భూ నక్షలు అప్‌డేట్ చేయాలి

- కలెక్టర్ ప్రతిమా సింగ్



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 30:** భూ హక్కుల పరిరక్షణ కోసం జిల్లాలో పక్కాగా రీ-సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు.భూ క్రయవిక్రయాల్లో మ్యాపులను తప్పనిసరిగా అప్‌డేట్ చేయాలని సూచించారు.మంగళవారం శివ్వంపేట మండలం బీక్యాతాండలో ల్యాండ్ సర్వే డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో జరిగిన 'భూభారతి భూముల రీ-సర్వే గ్రామసభ' కార్యక్రమంలో కలెక్టర్ ప్రతిమా సింగ్,అదనపు కలెక్టర్ నగేష్,ఆర్డీవో,ఏడీ సర్వే,ఎంపీడీవో, గ్రామ సర్పంచ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. శివ్వంపేట మండలంలో 1946 సంవత్సరంలో చివరిసారిగా రీ-సర్వే జరిగిందని, అప్పటి నుంచి అనేక భూ సమస్యలు ఉన్నాయని అన్నారు. గ్రామాల్లో భూ నక్షల్లోని సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకే ఈ కార్యక్రమం చేపట్టామన్నారు.భూ రీ-సర్వేను పక్కాగా అమలు చేసి ప్రతి భూ కమతాన్ని ఆన్‌లైన్‌లో డిజిటలైజ్ చేస్తామని తెలిపారు.ఎలాంటి భూ వివాదాలు లేకుండా చేసి,ప్రతి భూమికి 'భూధార్' నంబర్ అందిస్తామని చెప్పారు.భూ సమస్యలు పూర్తిగా తొలగించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు.అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసమే రీ-సర్వే నిర్వహిస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ల్యాండ్ సర్వే అధికారి ఎ. కిషన్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్‌లో ఘనంగా ఇందిరమ్మ చీరల పంపిణీ

జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్



**జహీరాబాద్, జూన్ 30(ప్రజా జ్యోతి న్యూస్)** జహీరాబాద్ పట్టణంలోని వార్డ్ నెం.11లో 
ా౧+( సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ ముఖ్యఅతిథిగా హాజరై అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మహమ్మద్ యూనుస్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం, సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీపై గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్ వంటి పథకాలతో పాటు, ఇందిరమ్మ ఇళ్ళను మహిళల పేరుతో మంజూరు చేస్తూ వారి కుటుంబంలో ప్రత్యేక గుర్తింపు, భద్రత కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుం దని పేర్కొన్నారు. ప్రతి మహిళ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని కుటుంబాభివృద్ధికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం లబ్ధిదారులకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శిరీష సురేందర్ రెడ్డి, వార్డ్ కౌన్సిలర్ గౌస్ గౌరీ, కాంగ్రెస్ పార్టీ నాయకుడు నవీద్, మెప్మా అనిత, మహిళా సంఘాల సభ్యులు, స్థానిక ప్రజలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ విధార్థులు హాస్టల్ దర్కాస్తులు చేసుకోవాలి


హాస్టల్ వార్డెన్ బద్రి ప్రసాద్



**హత్నూర 30 (ప్రజాజ్యోతి)** మండల్ పరిధిలో దౌల్తాబాద్ బిసి సంక్షేమ వసతి గృహంలో ఇంటర్మీడియట్ చదువుకునే విద్యార్థులకు వసతి సౌకర్యం కోసం దరఖాస్తులు చేసుకోవాలని హాస్టల్ వార్డెన్ బద్రి ప్రసాద్ మంగళవారం నాడు నాడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఉత్తర్వుల ప్రకారం దౌల్తాబాద్ బిసి హాస్టల్ను ఇంటర్మీడియట్ చదువుకునే విద్యార్థుల వసతి కోసం మార్చబడిందని ఆయన తెలిపారు.ఈ వసతి గృహంలో ఉండేందుకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ద్వితీయ సంవత్సరంతో పాటు డిగ్రీ, బీకాం ఐటిఐ చదువుకునే విద్యార్థులు సైతం ఈ వసతి గృహంలో ఉండేందుకు ఉన్నతాధికారులు అవకాశం కల్పించినట్లు తెలిపారు.గతంలో ఐదో తరగతి నుండి పదో తరగతి వరకు హాస్టల్లో ఉండే విద్యార్థులకు ఉండే ఈ హాస్టల్లో ప్రస్తుతం ఇంటర్మీడియట్ పై చదువుకునే విద్యార్థుల వసతి కోసం ప్రభుత్వం మార్చబడిందని ఆయన తెలిపారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆసక్తిగల విద్యార్థులు ఈ హాస్టల్లో ఉండేందుకు స్వయంగా వచ్చి దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు.పూర్తి సమాచారం కోసం ఫోన్ నెంబర్ 7989667072 కు సంప్రదించాలని ఆయన కోరారు.దరఖాస్తు చేసుకోవడానికి కావలసిన సర్టిఫికెట్లు ఆధార్ కార్డు జిరాక్స్,పదో తరగతి మేము,కులం,ఆదాయం,నివాస ధ్రువీకరణ పత్రాలు, మూడు పాస్ ఫోటో లు,బ్యాంకు అకౌంట్ జిరాక్స్,ప్రస్తుతం చదువుతున్న కళాశాల బోనఫైడ్ జతపరిచి దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. https://bchostels.cgg.gov.in/Index.do ఆన్లైన్లో సైతం దరఖాస్తులు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.

## చాకరిమెట్ల ఆంజనేయస్వామి ఆలయంలో ప్రధానార్చకుల కారు అద్దం ధ్వంసం,

--భక్తులు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 30:** మంగళవారం సహకార ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో అపశృతి చోటు చేసుకుంది.ఆలయ ప్రధానార్చకులు దత్తు పంతులు కారు అద్దాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు.ఆలయ ఆవరణలో గతంలో ఎప్పుడూ ఇలాంటి సంఘటనలు జరిగిన దాఖలాలు లేవని ఆలయ వర్గాలు తెలిపాయి.ప్రాంగణంలో అనేక వాహనాలు ఉన్నప్పటికీ కేవలం ప్రధానార్చకుల వాహనం అద్దం మాత్రమే పగలగొట్టడం గమనార్హం.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలని ఆ ఆంజనేయస్వామిని ప్రార్థిస్తున్నట్లు దత్తు పంతులు తెలిపారు.ఆలయానికి వచ్చే సందర్శకులు,భక్తులు జాగ్రత్తగా,అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన కోరారు.

## రేపు జరిగే నిరసన కార్యక్రమం జయప్రదం చేయాలి

సిఐటియు జిల్లా కార్యదర్శి జి సాయిలు



**హత్నూర 30 (ప్రజాజ్యోతి)** మండల్ సిఐటియు ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం నాడు దౌల్తాబాద్ లో సీఐటీయూ ముఖ్య జరిగింది ఈ సందర్భంగా జి సాయిలు మాట్లాడుతూ దేశంలోని పేద ప్రజలకు అన్నం పెడుతున్న ఉపాధి పథకాన్ని రద్దు చేసే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం విబిజి రాంజీ చట్టాన్ని తెచ్చిందని దీనిని వెంటనే రద్దుచేసి పాత పద్ధతిలోనే ఉపాధి పథకాన్ని కొనసాగించి 200 రోజులు పని రోజు 600 కూలి ఇవ్వాలని ఉపాది బడ్జెట్లో నిధులు రెండు లక్షల కోట్లు కేటాయించాలని రేపు గ్రామ గ్రామాన సిఐటియు రైతు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమంలో కార్మికులు రైతులు పేదలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో మండల నాయకులు శేఖర్ వీరేశం షబ్బీర్ మంగ బాలరాజు నర్సింలు రాములు పోచయ్య శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ఓటర్ల (బిఎల్ ఎ'ఎస్)అవగాహన సదస్సులో పాల్గొన్నా

# మాజీ మంత్రివర్యులు, జహీరాబాద్ ఇంచార్జ్ డా॥ఏ.చంద్రశేఖర్





**జహీరాబాద్, జూన్ 30(ప్రజా జ్యోతి న్యూస్)** నియోజకవర్గ న్యాలకల్ మండలంలోని ముంగి ఎక్స్-రోడ్ ఎస్ ఎల్ అర్ ఫంక్షన్, హాల్ లో, జహీరాబాద్ ఇంచార్జ్ మాజీ మంత్రి వర్యులు డా॥ఏ.చంద్రశేఖర్ (బిఎల్ ఎ'ఎస్) ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ఓటర్ల జాబితా అవగాహన సదస్సులో పాల్గొని బి.ఎల్.ఏ. లకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఓటు హక్కు భారత రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు అని పేర్కొన్నారు.జహీరాబాద్ నియజికవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పట్టున్న ప్రాంతాలలో,పార్టీ సానుభూతి పరుల ఓట్లను అక్రమంగా, కుట్రపూరితంగా తొలగించే అవకాశం ఉంది అందుకని ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరు జాబితాలో తన పేరు నమోదు అయ్యిందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని, ఎవరైనా అక్రమంగా ఓట్లను తొలగించడం, నకిలీ ఓట్లను చేర్చడం లేదా ఓటు చోరీకి పాల్పడే ప్రయత్నాలు చేస్తే వెంటనే ఎన్నికల అధికారులదృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ ద్వారా కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు, పేర్ల సవరణలు, మరణించిన లేదా అర్హత కోల్పోయిన వారి పేర్ల తొలగింపు వంటి అంశాలను ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటరు అప్రమత్తంగా ఉండి తన ఓటు హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని అన్నారు. అలాగే బూత్ స్థాయి కార్యకర్తలు (బిఎల్ ఎ'ఎస్), పార్టీ నాయకులు మరియు ప్రజాప్రతినిధులు గ్రామాలు, వార్డుల వారీగా ప్రజలకు అవగాహన కల్పించి, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో టీపీసీసీ అసెంబ్లీ కో-ఆర్డినేటర్ మహమ్మద్ గౌస్, మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, పాక్స్ చైర్మన్ సిద్ధి లింగయ్య స్వామీ, కాంగ్రెస్ నాయకులు ఉజ్వల్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, మాజీ జడ్పీటీసీ చంద్రప్ప, న్యాలకల్ మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు మరియు బిఎల్ ఎలు తదితరులు పాల్గొన్నారు..

# నూతన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు





**జహీరాబాద్, జూన్ 30(ప్రజా జ్యోతి న్యూస్)** ఝరాసంగం మండలం పోట్పల్లి గ్రామంలో యంజి ఎన్ ఆర్ ఇజిఎస్ పథకం ద్వారా రూ.4లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, యువ నాయకులు కొనింటి మిథున్ రాజ్, గ్రామ సర్పంచ్ శ్యామల మొగుళ్ళయ, సిద్దన్న పటేల్, నర్సింలు, సునీల్, జాన్సన్, శ్రీకాంత్, బస్వరాజ్ పటేల్, మొగులప్ప, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలోని పలు వార్డుల్లో పర్యటించిన ఎమ్మెల్యే ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. కోహీర్ మండలం కొత్తూరు (డి) గ్రామంలో రూ.9 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ డ్రెయిన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు, మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, గ్రామ సర్పంచ్ మాణిక్ ప్రభు, ఉప సర్పంచ్ ఆనంద్, బోయినీ నర్సింలు, తో కలిసి భూమి పూజ చేసి ప్రారంభించడం జరిగింది. అనంతరం గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి, చిన్నారు. లకు అందుతున్న పౌష్టికాహారం, ఆరోగ్య సేవలు, కేంద్ర నిర్వహణను పరిశీలించారు. విధులకు గైర్హాజరైన అంగన్వాడీ టీచర్ విషయమై సీడిపిఓ తో మాట్లాడి, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన సంబంధిత సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. అదేవిధంగా, గ్రామ సమీపంలో ఉన్న జాతీయ రహదారిపై తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల విషయాన్ని గ్రామస్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, సంబంధిత జాతీయ రహదారి అధికారులతో మాట్లాడి అత్యవసర రోడ్డు భద్రతా చర్యలు, హెచ్చరిక బోర్డులు మరియు వీధి లైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు.

# డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ (ఐపీఎస్) సెక్యూరిటీని పునరుద్ధరించాలి

### స్వేరో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ డిమాండ్



**జహీరాబాద్, జూన్ 30(ప్రజా జ్యోతి న్యూస్)** మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భద్రతలను సెక్యూరిటీని వెంటనే పునరుద్ధించాలని స్వేరో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మాజీ ఐపీఎస్ అధికారి దేశానికి రాష్ట్రానికి ఎంతో సేవ చేశారు. వారికి భద్రత తొలగించడం సార్ని హత్య చేయడంలో కుట్రలో భాగంగా భావించ వలసి వస్తుంది దయచేసి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కక్ష సాధింపు చర్యలకు పోకుండా ప్రవీణ్ కి భద్రత పునరుద్ధ రించాలని కోరుతున్నాము. బడుగు బలహీన వర్గాలకు ఒక దిక్కుతిగా ఉంటూ వేల మంది పేదల మధ్య తరగతి విద్యార్థులకు అండగా నిలిచిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు ప్రభుత్వం భద్రతను కుదించడం సరి అయినది కాదని అన్నారు. నక్సల్స్ ఆ ప్రభావితంలో ప్రాంతా లలో ప్రాణాలకు తెగించి పనిచేసిన ఆయనకు ఉన్న భద్రతను, బుల్లెట్ ప్రూఫ్ కారును తీసి వేసి ఆయన ప్రాణాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని అన్నారు. వరంగల్ కరీంనగర్ ప్రాంతాల్లో లాంటి నక్సలైజం కార్యక్రమం ద్వారా ఎంతో మందిని జన జీవనం స్రవంతి లోకి తీసుకొచ్చారు. కడప కర్నూల్ చిత్తూర్ లాంటి ఫ్యాక్షనిజం ప్రాంతాలకు ఎస్పీగా పని చేసిన వ్యక్తికి భద్రత కుదించడం ఆవేదన కలిగిస్తుందని ఆయన వాపోయారు. వీధి నిర్వహణ చూపిన ధైర్య సాహసాలకు పోలీస్ మెడల్ శౌర్య పథకాన్ని రాష్ట్రపతి చేతుల మీదుగా తీసుకున్నారు. ఆయన చేసినసేవలు ప్రభుత్వం తగిన గౌరవం ఇవ్వాలని తక్షణమే ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలని స్వేరో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ తెలియజేశారు. ఎదవిధిగా భద్రతను పునర్దించాలని కోరారు. జై భీమ్ జై స్వేరోస్ జై భారత్.

# శ్రీ హనుమాన్ మందిర పునర్ నిర్మాణ ఉత్సవాల్లో పాల్గొన్న ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం



**జహీరాబాద్, జూన్ 30(ప్రజా జ్యోతి న్యూస్)** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంఘం మండలం క్రిష్ణాపూర్ గ్రామంలో మంగళవారం జరిగిన శ్రీ హనుమాన్ మందిర పునర్ నిర్మాణ ఉత్సవాల్లో ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం పాల్గొని శ్రీ హనుమాన్ దర్శించుకోవడం జరిగింది. అనంతరం గుడి పునర్ నిర్మాణం ఉత్సవాల సంబరాల గురించి గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు సమక్షంలో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు శంకర్, అమర్, సూర్య ప్రకాష్, కె.చంద్రశేఖర్, యస్. గోపాల్ చెంగల్ జైపాల్, యం. మల్లేష్, వి.బస్వరాజ్, యస్. విశ్వనాథ్, వి.శేఖర్, కె.ప్రభాకర్, కె.రాజ్ గోపాల్, పవన్ రాథోడ్, మేఘనాథ్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# అక్షర కృషీవలుడి సహనానికి పరీక్ష

**అందోలు, జూన్29, (ప్రజాజ్యోతి):** ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా భావించే మీడియా ప్రతినిధులు నేడు తమ వృత్తికి సంబంధించిన అధికారిక గుర్తింపు అయిన అక్రిడిటేషన్ కార్డుల కోసం రెండేళ్లుగా ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే వారధిగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు గుర్తింపు కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సి రావడం తీవ్ర అసంతృప్తికి దారితీస్తోంది. 2024లో పాత అక్రిడిటేషన్ కార్డుల గడువు ముగిసినప్పటికీ, 2026 మధ్యకాలానికి కూడా అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త కార్డులు అందకపోవడం పట్ల జర్నలిస్టు సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అక్రిడిటేషన్ కార్డుల సంఖ్యను భారీగా పెంచుతున్నామని ప్రకటిస్తూ ప్రచారం చేసినప్పటికీ, ఆ ప్రకటనలు ఆచరణలో కనిపించడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. 2025 డిసెంబర్‌లో కొత్త మార్గదర్శకాలతో జీవో విడుదల చేసినప్పటికీ, ఆ ప్రక్రియ ప్రారంభమై ఆరు నెలలు గడిచినా ఇప్పటికీ పూర్తిస్థాయిలో అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ జరగలేదు. మే 10లోపు దరఖాస్తు చేసిన అర్హులందరికీ అక్రిడిటేషన్ కార్డులు అందజేస్తామని ప్రభుత్వం తరఫున స్వయంగా సంబంధిత శాఖా మంత్రి పొంగులేటి ప్రకటించినా, ఆ హామీ అమలులోకి రాకపోవడం పలు సందేహాలకు తావిస్తోంది. ముఖ్యంగా కొన్ని పత్రికలకు చెందిన వర్కింగ్ జర్నలిస్టుల దరఖాస్తుల విషయంలో చిన్నచిన్న కొర్రీలను పెద్ద సమస్యలుగా చూపుతూ పెండింగ్‌లో ఉంచుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది కేవలం పరిపాలనా జాప్యమా? లేక కొన్ని పత్రికలపై కక్షసాధింపు చర్యలా? అనే ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని జర్నలిస్టు వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి. అక్రిడిటేషన్ అనేది కేవలం గుర్తింపు కార్డు మాత్రమే కాదు. ప్రభుత్వ కార్యక్రమాల కవరేజ్, అధికారిక సమావేశాలకు ప్రవేశం, జర్నలిస్టులకు ప్రభుత్వం కల్పించే పలు సంక్షేమ సదుపాయాలకు ఇది కీలక ఆధారం. అలాంటి కార్డుల జారీ విషయంలో జాప్యం జరగడం వృత్తిపరంగా కూడా ఇబ్బందులు కలిగిస్తోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా ఎన్ని అక్రిడిటేషన్ కార్డులు జారీ చేసింది? ఎన్ని దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి? అనే వివరాలను ప్రజల ముందుంచాలని జర్నలిస్టు సంఘాలు కోరుతున్నాయి. ఈ అంశంపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేసి పూర్తి పారదర్శకత పాటించాలని డిమాండ్ చేస్తున్నాయి. క్షేత్రస్థాయిలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచే జర్నలిస్టుల పట్ల వివక్ష చూపడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, అర్హులైన ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు ఎలాంటి ఆలస్యం లేకుండా అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని జర్నలిస్టు వర్గాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న మీడియా ప్రతినిధుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని స్పష్టం చేస్తున్నాయి.

## సూరారం గ్రామంలో షబ్బీర్ మియా మృతికి నివాళులర్పించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతా సాయినాథ్





**సంగారెడ్డి (ప్రజా జ్యోతి)** సదాశివపేట మండలంలోని సూరారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నజీర్ పటేల్ తండ్రి షబ్బీర్ మియా గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తనయుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతా సాయినాథ్ సూరారం గ్రామానికి వెళ్లి వారి స్వగృహంలో షబ్బీర్ మియా పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నజీర్ పటేల్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్టకాలంలో పార్టీ ఎల్లప్పుడూ వారి కుటుంబానికి అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు సలావుద్దీన్, మాజీ ఉపసర్పంచ్ విఠల్, వార్డు సభ్యులు ఇలియాజ్, అంతయ్య, బిక్షపతి, యూసుఫొద్దీన్, తుల్జయ, మొగులయ్య గౌడ్, సంతోష్, ఆఫ్సర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ ల్యాడ్స్ నిధులతో రూ.10 లక్షల సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం.

### ఎం.పీ కి కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు.



**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని మందాపూర్ గ్రామ అభివృద్ధికి మరో ముందడుగు పడింది. మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు తమ ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం కోసం రూ.10 లక్షలను మంజూరు చేశారు. ఈ సందర్భంగా సీసీ రోడ్ల నిర్మాణ పనులకు నిర్వహించిన భూమి పూజా కార్యక్రమంలో ఉప సర్పంచ్ విద్యాసాగర్ పాల్గొని మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి రూ.10 లక్షల నిధులను మంజూరు చేసిన మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావుకు మందాపూర్ గ్రామ ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గ్రామాభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కూడా ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్న ఆయన, భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలకు పార్టీలకు అతీతంగా గ్రామ ప్రజలందరూ సహకరించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగమేశ్వర్, రాజేందర్ రెడ్డి , బీజేపీ గ్రామ అధ్యక్షుడు మహేందర్, సాయి రెడ్డి, మైబు, విఠల్, శ్రీశైలం పాల్గొన్నారు.

## రేజింతల్ గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయం ధ్వజస్తంభ ప్రతిష్టాపన వైభవం



**సంగారెడ్డి (ప్రజా జ్యోతి)** సదాశివపేట మండలం రేజింతల్ గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం ఆద్యంతం భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి, గ్రామ ప్రజల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాల కోసం ఎమ్మెల్యే ప్రార్థనలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గడిల అశిక్ రెడ్డి, ఉప సర్పంచ్ అశోక్ ,మాజీ సీడీసీ చైర్మన్ బుచ్చిరెడ్డి ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడిల సుధీర్ రెడ్డి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు గ్రామ మాజీ సర్పంచ్ రమేష్ మల్కాపూర్ మాజీ సర్పంచ్ శ్రీధరెడ్డి మాజీ ఉపసర్పంచ్ మధుకర్ రెడ్డి గ్రామ పెద్దలు గడిలకృష్ణారెడ్డి నారాయణరెడ్డి రాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి శంకర్ రెడ్డి వీరేందరరెడ్డి నర్సింలు భాస్కర్ రెడ్డి సంయుద్దీన్ బిక్షపతి గోపాల్ గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి మాజీ ఎమ్మెల్యే ఎం. విజయ్ పాల్ రెడ్డి



**కల్హేర్, జూన్ 30 (ప్రజా జ్యోతి):** బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా ఇటీవల నియామకమైన కోణం విఠల్ మంగళవారం కల్హేర్ మండలం ఖానాపూర్ (కె) గ్రామంలో మాజీ ఎమ్మెల్యే ఎం. విజయ్ పాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో బీజేపీ పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలు, ఓబీసీల హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే ఎం. విజయ్ పాల్ రెడ్డి సూచించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేసి, ఓబీసీ వర్గాల అభ్యున్నతికి అంకితభావంతో పనిచేయాలని కోణం విఠల్‌కు సూచనలు చేశారు.

# జర్నలిస్టు అంతు చూస్తానని బెదిరించిన నాయకుడి పై చర్యలు తీసుకోవాలి

## పోలీసులకు ఫిర్యాదు చేసిన జర్నలిస్ట్ సంఘం నాయకులు

**సంగారెడ్డి (ప్రజా జ్యోతి)** మునిసిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం కు వెళ్లిన జర్నలిస్ట్ ఎర్ర వీరేందర్ గౌడ్ అంత చూస్తానని బెదిరించిన అధికార కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జర్నలిస్ట్ సంఘం నాయకులు మంగళవారం సదాశివపేట సీఐ వెంకటేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ సోమవారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో చైర్పర్సన్ మునిపల్లి అంజమ్మ అధ్యక్షతన కౌన్సిల్ సర్వసభ్య సమావేశం కు కమిషనర్ జర్నలిస్టులను ఆహ్వానించారు. కౌన్సిల్ సమావేశం ప్రారంభం కాకముందే కమిషనర్ ఛాంబర్ లో కొంతమంది అధికార పార్టీ కౌన్సిలర్ల మధ్య తీవ్ర వాగ్వివాదాలు చోటుచేసుకున్నాయి. కౌన్సిల్ సమావేశం లో ఆమోదం కోసం రూపొందించిన 67 అంశాలను పాలకవర్గంలోని అధికార పార్టీ కొంతమంది కౌన్సిలర్లు తప్పుబడుతూ కమిషనర్ చాంబర్లో గొడవలకు దిగారు. నువ్వెంత అంటే నువ్వు ఎంత అనుకుంటూ పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో అక్కడే ఉన్న కొంతమంది జర్నలిస్టులు కమిషనర్ ఛాంబర్ లో జరుగుతున్న గలాటాను వీడియో తీయబోయారు దీంతో ఆగ్రహించిన అధికార పార్టీకి చెందిన ఓ కౌన్సిలర్ రిపోర్టర్ల పై మీకు ఇక్కడ ఏం పని?



మీకెందుకు అంత తీట? అంటూ జర్నలిస్టులపై ధ్వజమెత్తారు. పబ్లిక్ సెక్టర్ లో అందులోనూ కమిషనర్ ఛాంబర్ లో ప్రజా ప్రతినిధిలే న్యూసెన్స్ సృష్టించడమే కాకుండా కవరేజ్ కోసం వెళ్ళిన రిపోర్టర్ల పై తిరగబడడం సమంజసం కాదన్నారు. వెంటనే బాధ్యులైన అధికార పార్టీ నాయకునిపై పై చర్యలు తీసుకోవాలని జర్నలిస్టులు సిఐ వెంకటేష్ ను కోరారు.

# భారత్ ఆధ్యాత్మికతకు నిలయం..!

**సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదీ మహామండలేశ్వర్ సిద్ధేశ్వరానందగిరి స్వామి**

**వైభవంగా శ్రీ హనుమాన్ ఆలయ పునర్నిర్మాణ మహోత్సవాలు**

**ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆశీర్వాదాలు పొందిన ఎమ్మెల్యే మాణిక్‌రావు**





**జహీరాబాద్, జూన్ 30(ప్రజా జ్యోతి న్యూస్)** భారతదేశం పుణ్యభూమి, దేవతలు సంచరించిన దివ్యభూమి అని తెలుగు రాష్ట్రాల మహామండలేశ్వర్, బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం పీఠాధిపతి సిద్ధేశ్వరానందగిరి స్వామి, ధనశ్రీ పీఠాధిపతి రాచయ్య స్వామి అన్నారు. మంగళవారం ఝరాసంగం మండలంలోని కృష్ణాపూర్ గ్రామంలో శ్రీ హనుమాన్ ఆలయంలో నిర్వహించిన పునర్నిర్మాణ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగాయి. గత మూడు రోజులుగా నిర్వహించిన రుద్ర యజ్ఞం పీఠాధిపతులు, వేద పండితుల ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణల మధ్య పూర్ణాహుతితో ముగిసింది. ఈ కార్యక్రమానికి జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వా దాలు పొందారు. అనంతరం ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక సభలో పీఠాధిపతులు మాట్లాడుతూ.. భారతీయ సనాతన ధర్మాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. యువత దేశభక్తితో ముందుండాలని సూచించారు. అలాగే టీవీలు, సినిమాలు,



సెల్‌ఫోన్‌ల వినియోగాన్ని తగ్గించి ఆధ్యాత్మి కత, సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. జహీరాబాద్, ఝరాసంగం మండలాలతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉత్సవ కమిటీ విస్తృత ఏర్పాట్లు చేసింది.

## శ్రీ గండి మైసమ్మతల్లి పునః ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవాలు



**రాయికోడ్ జూన్ 30 (ప్రజా జ్యోతి):** రాయికోడ్ మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ గండి మైసమ్మ అమ్మవారి దేవాలయంలో శ్రీ మైసమ్మతల్లి పునః ప్రాణ ప్రతిష్ఠా మహోత్సవాలు నేటి నుండి 3వ తేదీ వరకు మూడు రోజుల పాటు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ వెల్లడించింది. ఈ మహోత్సవాలు శ్రీశ్రీశ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహారాజ్ గారు, శ్రీశ్రీశ్రీ 1008 మహంత్ డా॥ సిద్ధేశ్వరానందగిరి మహారాజ్ బర్దిపూర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడనున్నాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు,హోమాలు, యాగాలు,ఆధ్యాత్మిక కార్యక్రమాలు, భజనలు, రథయాత్ర తదితర విశేష కార్యక్రమాలు చేపట్టనున్నారు. జూలై 1న గణపతి పూజ, పుణ్యాహవచనం, దీక్షాధారణ, యాగశాల ప్రవేశం,గోపూజ, అఖండ దీపారాధన, అంకురార్పణ,అగ్ని ప్రతిష్ఠాపన తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారు. జూలై 2న నవగ్రహ, వాస్తు, క్షేత్రపాలక హోమాలు, అభిషేకం,నేత్రోన్మీలనం,గ్రామ దర్శనం, రథయాత్ర, పుష్పాదివాసం, శయ్యాదివాసం వంటి కార్యక్రమాలు జరుగుతాయి. జూలై 3వ తేదీ శుక్రవారం ఉదయం 10:43 గంటలకు శుభ ముహూర్తంలో శ్రీ మైసమ్మతల్లి పునః విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించనున్నారు. అనంతరం ప్రతిష్ఠాంగ హోమం,పూర్ణాహుతి, ప్రత్యేక అర్చనలు,భక్తులకు ఆశీర్వచనం, తీర్థప్రసాద వితరణ ఉంటుంది.అలాగే ప్రతిరోజూ రాత్రి 9:30 గంటల నుంచి భజన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జూలై 3న మధ్యాహ్నం 12:30 గంటలకు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ మహోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## రాపర్తిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ. సర్పంచ్. డి. జైపాల్.



**కల్హేర్, జూన్ 30 (ప్రజాజ్యోతి)** కల్హేర్ మండలంలోని రాపర్తి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ముగ్నరేగ్స్ ) నిధులతో రూ.5 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం ఘనంగా భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, జైపాల్.ఉపసర్పంచ్ మహిపాల్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొని పనులను ప్రారంభించారు. గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంలో ఈ రోడ్డు నిర్మాణం ఉపయోగపడుతుందని నాయకులు తెలిపారు. పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

# మల్కాపూర్ అక్రమ వెంచర్ ముందు ఫోటో దిగిన జిల్లా పంచాయతీ అధికారి.





జిల్లా పంచాయతీ అధికారికి అక్రమ వెంచర్ లోకి వెళ్ళడానికి అనుమతులు ఉండవా?

గ్రామ శానిటేషన్ పేరుతో వెంచర్ వద్ద ఫోటో దిగిపోయారని ఆరోపణలు.

అనుమతుల్లేని వెంచర్‌పై డీపీఓ హెచ్చరిక ఏమాయే?

**కొండాపూర్ ప్రజా జ్యోతి** మల్కాపూర్ లో అక్రమార్కుల పేరు లేని అక్రమ వెంచర్ పై చర్యలేవి అనే కథనం ఈనెల 29 తేదీన ప్రజా జ్యోతిలో ప్రచురించగా ప్రచురితమైన కథనాలకు జిల్లా పంచాయతీ అధికారులు స్పందించారు. కొండాపూర్ మండలం మల్కాపూర్ గ్రామ శివారులోని సర్వే నంబర్ 158 / ఈ లో ఎకరా ఎనిమిది గంటల భూమి లో ఎలాంటి అనుమతులు లేకుండా జనవరి నుంచి కొనసాగుతున్న వెంచర్ నిర్మాణ పనులను మంగళవారం జిల్లా పంచాయతీ అధికారి మల్లారెడ్డి ఆధ్వర్యంలో అధికారులు మల్కాపూర్ గ్రామ పారిశుద్ధం పనులు పరిశీలించడానికి వచ్చి వెంచర్ నిర్మాణాలు నిరంతరాయంగా సాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై ఇప్పటికే ప్రజావాణి ద్వారా పలు ఫిర్యాదులు అందాయి. ప్రజా జ్యోతి తోపాటు పలు దినపత్రికలలో ప్రచురితమవడంతో పాటు స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు తనిఖీ చేపట్టినట్లు సమాచారం.

అధికారులు వెంచర్ వద్దకు చేరుకున్న సమయంలో ప్రధాన గేట్లు మూసి ఉండటంతో లోపలికి వెళ్లకుండా బయట నుంచే పరిశీలించి ఫోటోలు తీసి వెళ్లడం స్థానికుల్లో అనుమానాలకు తావిచ్చింది. వెంచర్‌లోకి ప్రవేశించి పూర్తి స్థాయిలో తనిఖీ ఎందుకు చేయలేదనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

**ఒక ఇంటి అనుమతితో వెంచర్ అభివృద్ధి..?**

గ్రామపంచాయతీ నుంచి కేవలం ఒక ఇంటి నిర్మాణానికి మాత్రమే అనుమతి తీసుకుని, అదే ఆధారంగా వెంచర్‌కు అవసరమైన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడంతో పాటు సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం ప్లాట్ల విక్రయాలు కూడా కొనసాగుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. నిబంధనల ప్రకారం వెంచర్‌కు 40 అడుగుల వెడల్పు గల ప్రధాన రహదారి ఉండాల్సి ఉండగా, గ్రామపంచాయతీ లేఅవుట్ నుంచి కేవలం 20 అడుగుల రహదారినే అప్రోచ్ రోడ్డుగా ఉపయోగిస్తున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

**అక్రమ నిర్మాణాలపై చర్యలు తప్పవు**

ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి మల్లారెడ్డి మాట్లాడుతూ, "అనుమతులు లేకుండా చేపట్టిన వెంచర్ నిర్మాణాలు, నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన అభివృద్ధి పనులపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. అక్రమాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదు" అని స్పష్టం చేశారు.

**శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి**

వెంచర్ పరిశీలన అనంతరం గ్రామంలో పారిశుధ్య పనులను డీపీఓ పరిశీలించారు. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి చెత్త సేకరణ, డ్రైనేజీ శుభ్రత, పారిశుధ్య కార్యక్రమాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ తనిఖీలో డీఎల్పీఓ అనిత, ఎంపీఓ రాజ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి బలరాం తదితరులు పాల్గొన్నారు.

**యంత్రాంగం స్పందించడం గమనార్హం.**

తనిఖీతోనే పరిమితం కాకుండా అక్రమ వెంచర్‌పై కఠిన చర్యలు తీసుకుంటారా? లేక నోటీసులకే పరిమితమవుతారా? అనే అంశం ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

## వాగులు, నాళాలు, కాలువలను మింగేస్తున్న నిర్లక్ష్యంగా ఉన్న ఇరిగేషన్ అధికారులు.





**కొండాపూర్ ప్రజా జ్యోతి** వాగులు కుంటలు చెరువులు నాళాలు కాలువలను కాపాడాల్సిన బాధ్యత ఇరిగేషన్ అధికారులకు ఉండగా ఓ వైపు రాష్ట్ర ప్రభుత్వం నాలాలు వాగులు కబ్జాలు చేస్తే కఠిన చర్యలు తీసుకోమని ఆదేశాలు జారీచేసిన సంగారెడ్డి జిల్లా ఇరిగేషన్ అధికారులు మాత్రం ప్రభుత్వ ఆదేశాలు పక్కనపెట్టి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వెంచర్లలో వాగులు కాలువలు కబ్జా మునిదేవుని పల్లి, మసంసాన్పల్లి గ్రామ వెంచర్లలో పెద్ద పెద్ద వాగులను, కుంటలను, కాల్వలను పూడ్చివేసి యధావిధిగా వెంచర్లు ఏర్పాటు చేసి వెంచర్లు యధావిధిగా కొనసాగుతున్నాయి. ఈ అక్రమాలు వివిధ దినపత్రికలు తెలుగులోకి తెచ్చిన ఇరిగేషన్ అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. మునిదేవుని పల్లి గ్రామ సర్వేనెంబర్ 92 లో ఉన్న పెద్ద కుంట, మన్నాన్పల్లి గ్రామ పెద్ద వాగు, మన్నాన్పల్లి గ్రామ రెవెన్యూ శివార్లో బంధం వాగు పక్కన ఉన్న ఓ ప్రైవేట్ వ్యక్తి కొంత పొలం ఇరిగేషన్ అధికారుల అనుమతులు లేకుండానే వాగుపై రహదారి బ్రిడ్జ్ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. కొండాపూర్ మండలం పై ఇరిగేషన్ అధికారులకు నిర్లక్ష్యం ఎందుకు కొండాపూర్ మండల పరిధిలోని మునిదేవుని పల్లి, అనంతసాగర్, కొండాపూర్,మన్నాన్పల్లి, మాందాపూర్,గంగారం, శివన్న గూడెం, మల్కాపూర్, మల్లెపల్లి, గ్రామాలలో వాగులు కుంటలు, కాలువలు, కబ్జా చేసిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా ఉండడంతో పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. కావున నిర్లక్ష్యంగా ఉన్న ఇరిగేషన్ అధికారులు ఇకనైనా స్పందించి వాగులు, కుంటలు, కాల్వలను కాపాడాలని సంబంధిత గ్రామాల ప్రజలు కోరుచున్నారు.

## క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 30:** సమాజం నుంచి క్షయ వ్యాధి (టిబి)ని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం నారాయణఖేడ్ నియోజకవర్గంలోని పంచగామ గ్రామంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్షయ వ్యాధి (టిబి) అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రెండు వారాలకు పైగా తగ్గని దగ్గు, రాత్రి వేళల్లో జ్వరం, బరువు తగ్గడం, ఆకలి మందగించడం వంటి లక్షణాలు టిబి వ్యాధికి సంకేతాలని తెలిపారు. ఇలాంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో టిబి వ్యాధికి అవసరమైన అన్ని పరీక్షలతో పాటు పూర్తి ఉచితంగా మందులు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందించే పోషకాహార పథకాలు, ఆర్థిక సహాయాన్ని టిబి బాధితులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టిబి వ్యాధి వచ్చిన వారు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, వైద్యుల సూచనల మేరకు పూర్తి మందుల కోర్సును క్రమం తప్పకుండా తీసుకుంటే వ్యాధి పూర్తిగా నయం అవుతుందని ఒక వైద్యుడిగా ఆయన భరోసా ఇచ్చారు. టిబి బాధితుల పట్ల ఎలాంటి వివక్ష చూపకుండా వారికి అండగా నిలవాలని, గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, యువత, వైద్య సిబ్బంది సమిష్టిగా కృషి చేసి ప్రతి గ్రామాన్ని టిబి రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్లోళ్ల విఠల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ వెంకట్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఖేడ్ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో ఖాళీ సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి, జూన్ 30:** నారాయణఖేడ్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈసీఈ, త్రిపుల్ ఈ, మల్టీమీడియా కోర్సుల్లో ఉన్న ఖాళీ సీట్ల భర్తీ కోసం పదవ తరగతి ఉత్తీర్ణులైన ఆసక్తిగల విద్యార్థినీ, విద్యార్థులు జూలై 1, 2 తేదీల్లో కళాశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ ఎం. సౌజన్య తెలిపారు. ఆమె ఒక ప్రకటనలో పేర్కొంటూ..పాలిటెక్నిక్ విద్య ద్వారా ఉన్నత విద్యతో పాటు ఉద్యోగ అవకాశాలు కూడా విస్తృతంగా లభిస్తాయని పేర్కొన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలోని పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినీ, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రవేశాలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం 9505504211 నంబర్‌ను సంప్రదించాలని ఆమె సూచించారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం పోరాటం..

ఏబీవీపీ నేతల అరెస్టులతో ఉద్రిక్తత

వట్టిపల్లి మండల ఏబీవీపీ నాయకుడు గోల్కొండ సాయికృష్ణ ముందస్తు అరెస్ట్




**అందోలు, జూన్ 30, (ప్రజాజ్యోతి):** ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల విడుదల కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఆందోళనల నేపథ్యంలో వట్టిపల్లి మండల ఏబీవీపీ నాయకుడు గోల్కొండ సాయికృష్ణతో పాటు పలువురు ఏబీవీపీ కార్యకర్తలను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేయడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఉన్నత విద్యా మండలి కార్యాలయం ఎదుట ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నాకు వెళ్లకుండా అడ్డుకునేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు ఏబీవీపీ నాయకులు ఆరోపించారు. ఏబీవీపీ నాయకుల కథనం ప్రకారం, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా విద్యార్థులకు అందాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిలను విడుదల చేయలేదని విమర్శించారు. దీంతో వేలాది మంది విద్యార్థులు కళాశాల ఫీజులు చెల్లించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఉన్నత విద్య కొనసాగించడంలో తీవ్ర సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేపట్టేందుకు సిద్ధమవుతుండగా, ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ ముందస్తు అరెస్టులకు పాల్పడటం దురదృష్టకరమని ఏబీవీపీ మండిపడింది. విద్యార్థుల సమస్యలపై స్పందించాల్సిన ప్రభుత్వం ఉద్యమాలను అణచివేసే ప్రయత్నం చేస్తోందని ఆరోపించింది. వట్టిపల్లి మండల ఏబీవీపీ నాయకుడు గోల్కొండ సాయికృష్ణ మాట్లాడుతూ.. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను అడ్డుకోలేరని అన్నారు. విద్యార్థులకు రావాల్సిన ప్రతి రూపాయి విడుదలయ్యే వరకు ఏబీవీపీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతమైన ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. మరోవైపు, ఈ ఘటనతో విద్యార్థి సంఘాల మధ్య రాజకీయ చర్చలు కూడా వేడెక్కాయి. విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన సమస్యలపై ప్రభుత్వం త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని పలువురు విద్యార్థులు కోరుతున్నారు.

# వీబీజీ రామ్ జీ చట్టాన్ని రద్దు చేయాలి





– గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి: సీఐటీయూ

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 30:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వీబీజీ రామ్ జీ చట్టాన్ని రద్దు చేయాలని, గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నుంచి ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకుడు ఎం. నర్సింలు మాట్లాడుతూ.. నారాయణఖేడ్ పరిధిలో గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నుంచి ఐదు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్మికుల కుటుంబాలు జీవనోపాధి సాగించడం కష్టంగా మారిందని, ప్రభుత్వం వెంటనే పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వీబీజీ రామ్ జీ చట్టాన్ని రద్దు చేయాలని కోరారు. ఉపాధి హామీ పథకంలో పనుల సమయంలో రెండు ఫోటోలు తప్పనిసరిగా తీయాలనే నిబంధన కార్మికులకు ఇబ్బందులు కలిగిస్తోందని, ఉపాధి హామీ పథకానికి తగినంత నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ కార్మికులకు కనీస వేతనంగా నెలకు రూ.26,000 చెల్లించాలని, ప్రతి నెల సబ్బులు, సరుకుల భత్యాలు అందించాలని, పీఎఫ్ నిధులను క్రమం తప్పకుండా జమ చేయాలని, కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. సమస్యలు పరిష్కారం కాకపోతే గ్రామపంచాయతీ కార్యాలయాల ఎదుట కార్మికులతో కలిసి ఆందోళనలు మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ డివిజన్ కార్యదర్శి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు కృష్ణ, సంఘం నాయకులు గణపతి, శివరాజ్, రామ్‌లాల్, రాజు, బాలప్ప, అంజన్న, శకుంతల, చంద్రకళ, పెద్దమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆరోగ్య సేవలు ప్రజలకు నూటికి నూరు శాతం అందించాలి

-మొదటిపేజీ తరువాయి

మరుగుదొడ్ల నిర్వహణ, నిరంతర విద్యుత్ సరఫరా, ఇతర మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రాల ఆవరణను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచి రోగులకు అనుకూలమైన, సురక్షితమైన వాతావరణాన్ని కల్పించాలని సూచించారు.

ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన మరమ్మతులు, ఇతర మౌలిక వసతులను వెంటనే గుర్తించి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని మెడికల్ ఆఫీసర్లను ఆదేశించారు. ప్రతి ఆరోగ్య కేంద్రం ప్రభుత్వ ప్రమాణాలకు అనుగుణంగా ఆదర్శవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల అమలులో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ ఆన్‌లైన్ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలిత దేవి , జిల్లా స్థాయి ప్రోగ్రామ్ ఆఫీసర్లు, జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అండగా శ్రీ సత్యసాయి సేవా సమితి

**120 మంది విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ**



**అందోలు, జూన్ 30 (ప్రజాజ్యోతి):** విద్యార్థుల్లో విద్యాపట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు సేవా భావాన్ని చాటుతూ శ్రీ సత్యసాయి సేవా సమితి--జోగిపేట ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఇందిరానగర్ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో 120 మంది విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు, పెన్నులు, స్వీట్లు పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది కూడా విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్ కుమార్ మాట్లాడుతూ, శ్రీ సత్యసాయి సేవా సమితి పాఠశాలకు అందిస్తున్న సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. విద్యార్థులకు విద్యా సామగ్రిని అందించడమే కాకుండా వారి వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడే కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సేవా సమితి సభ్యుడు సదాశివగౌడ్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో మానవతా విలువలు, క్రమశిక్షణ, సేవా దృక్పథాన్ని పెంపొందించేందుకు సమితి ఆధ్వర్యంలో నిరంతరం మానవతా విలువల తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్‌లో కూడా సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపడతామని చెప్పారు.

విద్యార్థులు ఆనందంగా నోట్ పుస్తకాలు, పెన్నులు స్వీకరించగా, ఉపాధ్యాయులు సేవా సమితి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సంతోష్ కుమార్, ఉపాధ్యాయులు, శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సేవా కార్యక్రమం స్థానికంగా ప్రశంసలు అందుకుంది.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: నిర్మలా జగ్గారెడ్డి





రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమం లో పాల్గొన్న నిర్మలా జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

### సంగారెడ్డి జిల్లాలో 2,42,753 మంది రైతులకు లబ్ధి

### రూ.125.83 కోట్ల ఆర్థిక సహాయం విడుదల

సంగారెడ్డి (ప్రజా జ్యోతి):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'రైతు భరోసా' వానాకాలం--2026 వాయిదా తొలి విడత నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు హైదరాబాద్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా పోతిరెడ్డి పల్లి లోని రైతు వేదిక లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సంగారెడ్డి టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి మరియు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ విడతలో భాగంగా సంగారెడ్డి జిల్లాలో 2 ఎకరాల వరకు వ్యవసాయ భూమి కలిగిన 2,42,753 మంది అర్హులైన చిన్న, సన్నకారు రైతులకు రూ.125.83 కోట్ల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ నిధులు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ కానున్నాయి. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ, వానాకాలం సాగు పనులు మొదలవుతున్న తరుణంలో రైతులకు పెట్టుబడి సాయం అందించడం హర్షణీయమన్నారు. ముఖ్యమంత్రి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, ఈ నిధులు జిల్లాలోని రైతులకు ఎంతో ఆసరాగా నిలుస్తాయని ఆమె పేర్కొన్నారు.

**పారదర్శకంగా నిధుల జమ: జిల్లా కలెక్టర్**

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా అర్హులైన 2.42 లక్షల మందికి పైగా రైతుల ఖాతాల్లోకి నేరుగా జమ అవుతున్నాయని తెలిపారు. అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని, రైతులు ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మెన్ రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనితా సంతోష్, జిల్లా స్థాయి అధికారులు, వ్యవసాయ శాఖ ప్రతినిధులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లంకె బిందెల ఆశ...

## అత్తామామల కోసం కూతురు, అల్లుడు ఆత్మహత్య

**హైదరాబాద్ :** ఇంట్లో లంకెబిందెలు, గుప్తనిధులు ఉన్నాయంటూ ఓ సాధువు చెప్పిన మాటలను నమ్మిన అత్తమామలు.. తమ సొంత కూతురు, అల్లుడి ప్రాణాలనే బలితీసుకున్నారు. అల్లుడితో అప్పులు చేయించి.. ఆ తర్వాత మె?హం చాటేయటంతో మనస్తాపం చెందిన దంపతులు ప్రాణాలు తీసుకున్నారు. ఈ విషాదకర ఘటన హైదరాబాద్ శివారు మోకిల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మోకిల సీఐ శ్రీనివాస్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బాలసాయి, పద్మ ఏడాదిన్నర క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. పెళ్లయిన తర్వాత వారిద్దరూ సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరువు మండలం పటేల్‌గూడలో నివాసముంటూ జీవనం సాగించేవారు. వీరికి ఐదు నెలల బాబు కూడా ఉన్నాడు.అయితే.. పెళ్లయిన కొన్ని రోజులకు ఈ దంపతులు అత్తగారి ఇంటికి వెళ్లారు. అదే సమయంలో పద్మ తల్లిదండ్రులైన శాంతమ్మ, చంద్రయ్య, అలాగే తోడల్లుడు వెంకటేష్ కలిసి బాలసాయికి ఒక కథ చెప్పారు. తమ ఇంట్లో కోట్ల విలువైన నిధి దాగి ఉందని.. దాన్ని వెలికితీయడానికి ఒక సాధువు పూజలు చేయాలని అందుకు రూ.10 లక్షల నగదు అత్యవసరంగా కావాలని అల్లుడు బాలసాయిని నమ్మించారు. అత్తమామల మాటలను నిజమేనని నమ్మిన బాలసాయి.. నాలుగు నెలల క్రితం తనకు తెలిసిన వారి వద్ద వడ్డీలకు రూ.10 లక్షలు అప్పు తెచ్చి అత్తమామల చేతిలో పెట్టాడు.ఆ డబ్బుతో వారు ఇంట్లో రహస్యంగా తవ్వకాలు జరిపారు. అయితే ఎంత తవ్వినా ఎలాంటి నిధి దొరకలేదు. దీంతో సాధువు మోసం చేశాడని తెలిసినా అత్తమామలు ఆ విషయాన్ని దాచిపెట్టారు. ఇటు చూస్తే అప్పు ఇచ్చిన వారు బాలసాయిపై రోజురోజుకూ ఒత్తిడి పెంచడం ప్రారంభించారు. అటు వైపు అత్తమామల నుంచి ఎలాంటి స్పందన లేదు. అవమానాలు, వేధింపులు ఎక్కువ కావడంతో బాలసాయి తన అత్త, మామ, తోడల్లుడిని డబ్బులు తిరిగివ్వాలని కోరాడు. కానీ వారు నయాపైసా కూడా ఇవ్వకుండా చేతులెత్తేశారు.

## ఫడ్నవిస్‌తో పవన్ భేటీ

ముంబై : మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌తో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమావేశమయ్యారు. ఇద్దరు నేతలు ఇరు రాష్ట్రాల మధ్య పరస్పర ప్రయోజనాలకు సంబంధించిన కీలకమైన అంశాలపై చర్చించారు. మహారాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు రెండు ఆడ పులులు ఇచ్చే అంశంపై ఇద్దరు చర్చించారు. ఏపీకి రెండు ఆడ పులులు ఇస్తున్నందుకు మహారాష్ట్ర సీఎంకు పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌ను కలిశారు. ముంబైలోని మహారాష్ట్ర ముఖ్యమంత్రి వారి క్యాంపు కార్యాలయంలో సమావేశమైన పవన్, ఫడ్నవీస్‌లు.. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. తూర్పు కనుమల్లో పులుల సంరక్షణకు సంబంధించిన అంశాలపై చర్చించారు. మహారాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కి రెండు ఆడపులులను ఇవ్వాలని నిర్ణయం తీసుకోగా.. పవన్ సీఎం ఫడ్నవీస్‌కు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో రెండు రాష్ట్రాలకు సంబంధించిన అంశాలలో పరస్పరం మరింత సహకరించుకోవాలని పవన్, ఫడ్నవీస్‌లు నిర్ణయించారు.ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న తూర్పు కనుమలలో ఆడ పులుల సంఖ్య గణనీయంగా తగ్గిందని పవన్ కళ్యాణ్ తెలిపారు. అందుకే పులుల సంఖ్య పునరుద్ధరణ కోసం మహారాష్ట్ర ప్రభుత్వ సహకారం తీసుకున్నామని.. ఏపీకి రెండు ఆడ పులుల్ని ఇచ్చేందుకు అంగీకరించిందని పేర్కొన్నారు. తూర్పు కనుమలలో పులుల సంరక్షణ చరిత్రలో ఇది ఒక మైలురాయిగా నిలిచిపోతుందని అభిప్రాయపడ్డారు. మహారాష్ట్ర నుంచి తీసుకొచ్చే ఆడ పులులు తూర్పు కనుమల్లో ప్రవేశంతో అంతరసంతానోత్పత్తిసమస్యల్ని అధిగమించొచ్చన్నారు. అంతేకాదు జన్యు వైవిధ్యం పెరిగి, పులుల సంఖ్య దీర్ఘకాలిక స్థిరత్వానికి దోహదపడుతుందన్నారు. తూర్పు కనుమలలో పులుల ఆవాస వ్యవస్థ ఏర్పడుతుందన్నారు.మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సంరక్షణ కార్యాచరణ శాస్త్రీయ విధానాలు, స్థిరమైన వన్యప్రాణి నిర్వహణ ఆధారంగా జీవ వైవిధ్య పరిరక్షణకు కట్టుబడి ఉన్న విషయాన్ని ప్రతిబింబిస్తోందన్నారు పవన్ కళ్యాణ్. 'ఆంధ్రప్రదేశ్?మహారాష్ట్ర రాష్ట్రాల మధ్య ఏర్పడిన ఈ భాగస్వామ్యం తూర్పు కనుమలలో పులుల దీర్ఘకాలిక సంరక్షణకు విశేషంగా దోహదపడుతుందని విశ్వసిస్తున్నాం.

## హైదరాబాద్ రైతు భరోసా సభకు తరలిన రైతులు

**-ప్రత్యేక బస్సును జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే**




**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 30:** హైదరాబాద్‌లో నిర్వహించనున్న రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమానికి నారాయణఖేడ్ నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో రైతులు బయలుదేరిన ప్రత్యేక బస్సును నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నిర్వహించనున్న రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొనేందుకు నారాయణఖేడ్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి రైతులు పెద్ద ఎత్తున బయలుదేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. రైతు భరోసా పథకం ద్వారా రైతులకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి కోసం పలు సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. నారాయణఖేడ్ నియోజకవర్గం నుంచి రైతులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరవడం ఆనందదాయకమని అన్నారు. రైతులకు ప్రయాణంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల నుంచి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిగాచీ బాధితులకు న్యాయం చేయండి

**హైదరాబాద్ :** తెలంగాణ పారిశ్రామిక చరిత్రలో 2025 జూన్ 30వ తేదీ ఒక చీకటి రోజు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారం సిగాచి పరిశ్రమలో కూలి కోసం వలస వచ్చిన 54 మంది పేద కార్మికులు సజీవదహనమైన ఘోర ఘటనకు ఏడాది పూర్తయిన సందర్భంగా ఆయన స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ నియంత్రణ, పర్యవేక్షణ వైఫల్యం, సిగాచి యాజమాన్య నిర్లక్ష్యం కారణంగా అమాయకులు ప్రాణాలు కోల్పోయారని విమర్శించారు. ఘటన జరిగిన రోజున హైదరాబాద్ జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో ఉన్నా 20 కి.మీ దూరంలోని ఘటన స్థలానికి సీఎం రేవంత్ రాకపోవడం, బాధిత కుటుంబాల కన్నీళ్లు తుడవకపోవడం హృదయవిదారకమన్నారు. విమర్శలు రావడంతో మరుసటి రోజు వచ్చారని విమర్శించారు. రేవంత్ రెడ్డి మృతదేహాల సాక్షిగా ప్రతి కుటుంబానికి రూ.1 కోటి ఇస్తానని ప్రకటించినా, ప్రభుత్వం తరఫున కేవలం రూ.1 లక్ష మాత్రమే ఇచ్చింది. కార్మికుల పీఎఫ్, ఈఎస్ఐ, లైఫ్ ఇన్సూరెన్స్, వైద్య ఖర్చులను కూడా పరిహారంలో చేర్చి మోసం చేశారని ఆరోపించారు. డెత్ సర్టిఫికెట్ల కోసం నెలల తరబడి ఆఫీసుల చుట్టూ తిప్పడం, ఉద్యోగాలు ఇవ్వకపోవడం, క్షతగాత్రులకు సహాయం చేయకపోవడం దుర్మార్గమన్నారు.ఈ ఘటన సామూహిక హత్య అని, 818 ఊఖకి అనుమతి తీసుకుని 1777 ఊఖ నడపడం, సేఫ్టీ గార్డ్స్, ఫైర్ ఔఆ, డస్ట్ కంట్రోల్ వ్యవస్థ లేకపోవడం వంటి నిర్లక్ష్యాలు విచారణలో తేలాయన్నారు. ప్రభుత్వం యాజమాన్యంపై చర్యలు తీసుకోకపోవడం, ఎండీని అరెస్టు చేసి వెంటనే బెయిల్‌పై